
కథ

# పెళ్ళాల పురి

హోతా పద్మినీదేవి

లోతుకుపోయిన కళ్ళు శుష్కించిన చెంపలు జొన్న పీచులాంటి జుట్టుని అల్లుకున్న ఎలుక తోకలాంటి జడ, ఎండుకట్టెలాంటి కాళ్ళు చేతులు, బాన లాంటి పొట్టతో వున్న ఆ స్త్రీ పేరు రాజ్యం. ఆమె పూర్తిపేరు రాజ్యలక్ష్మో, రాజేశ్వరో తెలియదు గాని, ఆమె భర్త కృష్ణమూర్తి మాత్రం మాకు రాజ్యంగానే 'పరిచయం' చేసాడు. ఇరుగు పొరుగువాళ్ళు కూడా అలాగే పిలిచేవారు. పాచితో గారపట్టిన పళ్ళు, రోజుల తరబడి ఒకే ప్యాంటు, షర్టుతో ఆమడదూరంలో వుండగానే చెమట వాసన కొట్టేవాడు కృష్ణమూర్తి. అతను పళ్ళు తోమడు, స్నానం చెయ్యడు అని ఇరుగుపొరుగు వాళ్ళు చెప్పుకునేవారు. అది నిజమని నిర్ధారిస్తూ "ఒంటికి మురికి బలం, పంటికి పాచి బలం! మట్టిలో కలిసిపోయే ఈ శరీరానికి మట్టి అంటితేనేం?" అనేవాడు కృష్ణమూర్తి.



"ఇంకానయం!" పుట్టినప్పుడు బట్ట కట్టలేదు. పోయేటప్పుడు అది వెంటరాదు! అని నగ్నంగా తిరక్కుండా ఏ మురికి బట్టలో కట్టుకుంటున్నాడు. అదే సంతోషం" అని నేను మావారు నవ్వుకునేవాళ్ళం.

కృష్ణమూర్తి మావారు నడిపే రైస్‌మిల్‌లో గుమస్తాగా పనిచేసేవాడు. మాదగ్గర పనిచేసే వర్కర్ల కష్టసుఖాలని విచారిస్తూ వాళ్ళకి ఆపదలలో అవసరాలలో సాయం చెయ్యడం వల్ల వాళ్ళ కుటుంబాలతో కూడా నాకు పరిచయమేర్పడింది. ఆ చిన్న టౌనులో వేరే కాలక్షేపమేమీ లేని నేను ఇంటి పనయ్యాక ఇరుగుపొరుగు స్త్రీలని పోగేసి కుట్లు, అల్లికలు వగైరా నేర్పుతూండేదాన్ని మావారి పరిభాషలో మహిళామండలిగా వ్యవహరించే ఆ గ్రూప్‌లో రాజ్యం కూడా సభ్యురాలే. రాజ్యానికి కూడా నాదగ్గర ఏదైనా నేర్చుకోవాలని వున్నా పాపం, ఆమె ఆరోగ్యం అందుకు సహకరించేది కాదు.,

రాజ్యం ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతూ వుండేది "రైసు మిల్లునుంచి రాత్రి పదిగంటలకి ఇంటికి చేరిన కృష్ణమూర్తి తెల్లవారి అయిదున్నరకే, నిద్ర లేచి వంటంతా తనే చేసేవాడట. పిల్లలిద్దరికీ స్కూలు దగ్గరే . పొద్దుట అన్నం తిని మళ్ళీ లంచ్ అవర్ ఇంటికొచ్చేవారట. ఇవన్నీ ఇరుగుపొరుగులు

చెప్పేవారు.

అనాకారి అయినా, అనారోగ్యంతో బాధపడుతున్నా రాజ్యం పట్ల కృష్ణమూర్తికి 'ప్రేమ' రవ్వంతయినా తగ్గలేదు. రాజ్యం కాస్త ఆరోగ్యంగా వున్న రోజు మొగుడి రసికత గురించి నును సిగ్గుతో మాకందరికీ చెప్పేది

''ఆయనకి నేనంటే ప్రాణం. నేను పక్కన లేకపోతే ఆయనకి నిద్ర పట్టదు'' అని ఒకసారి, ''మా పెళ్ళయిన కొత్తలో...'' అంటూ మరోసారి చెప్పేది. నును సిగ్గు ఆమె శుష్కించిన చెంపలపై వికృతంగా వంకర్లు పోయేది.

***

వున్నట్టుండి ఏమయిందోగాని ఒకరోజు రాజ్యానికి అనారోగ్యం ఎక్కువయి కృష్ణమూర్తి ఆమెని పిల్లలని తీసుకుని ఆమె పుట్టింటివాళ్ళ ఊరుకి వెళ్ళాడని మావారు చెప్పారు.

వారం రోజుల తర్వాత ఒకరాత్రి పదకొండు గంటలకి వచ్చాడు కృష్ణమూర్తి.

''ఏమోయ్ కృష్ణమూర్తి! మీ ఆవిడ కులాసాగా వుందా?' ఇద్దరం ఒకేసారి అడిగాం.

గొల్లున ఏడుస్తూ చెప్పాడతను.

''రాజ్యం బతకదని డాక్టర్లు చెప్పేసారు సార్!''

నా గుండె కలుక్కుమన్నట్టయింది; పాపం! రాజ్యం! చిన్న వయసులోనే ఇంత అనారోగ్యమే ముందే! ఆమె చనిపోతే ఎటూగాని వయస్సులో ఆ పిల్లలేమయిపోతారు?' అనే వేదన నా మనసుని కోస్తోంది.

మూడువేల రూపాయలు మా వారిని అడిగి తీసుకుని కృష్ణమూర్తి వెళ్ళిపోయాడు. మరో రెండు రోజుల తరువాత రాజ్యం మరణవార్తని కృష్ణమూర్తే స్వయంగా మావారికి ఫోన్‌లో చెప్పాడు.

***

రెండు నెలల తరవాత... మావారు భోజనం చేస్తూ చెప్పారు.

''కృష్ణమూర్తి పెళ్ళి చేసుకుంటున్నాడు. నేను పెద్దగా ఆశ్చర్యపడలేదు. అది నేనూహించినదే. కాని భార్య మరణించబోతోందని గుండెలవిసేలా రోదించిన కృష్ణమూర్తి ఇంత త్వరలో పెళ్ళి చేసుకోవడాన్ని జీర్ణం చేసుకోలేకపోయాను. కాని, సమస్యని అతనివైపు నుంచి ఆలోచిస్తే అతను చేస్తున్నది సబబే అనిపించింది. భార్య పోయాక పిల్లలిద్దరి సంరక్షణ బాధ్యతను అత్తగారిపై వదిలేసి అతనొక్కడే ఇక్కడుంటున్నాడు. వయసయిపోయిన ఆవిడ మాత్రం చిన్నపిల్లలని ఎంతకాలం సాకగలదు? కాని, అతని పెళ్ళితో మరో సమస్య ఎదురవుతుందేమో! అతను, పెళ్ళి చేసుకోబోతున్న ఆమె అతని పిల్లలకి తల్లి అవుతుందో లేదో?''

మరోవారం రోజుల తర్వాత కృష్ణమూర్తి పెళ్ళివార్త విన్నాను. ఆమె పేరు వసంత అని, పిల్లలని కన్నతల్లి కంటే ఎక్కువగా ప్రేమిస్తోందని విన్న నా గుండె తేలికపడింది.

***

నేను ఆ నడివయస్కురాలివైపు పరిశీలనగా చూసాను. ఛాయ తక్కువైనా కళ గల ముఖం ఆమెది. వెలిసిపోయిన చీర, జాకెట్టు ధరించినా అవి శుభ్రంగా వున్నాయి.

'......మా అత్తగారండి పేరు సుశీలమ్మ' పరిచయం చేసాడు కృష్ణమూర్తి.

''కూర్చోండమ్మా'' అని కుర్చీ చూపించాను. ''ఫర్వాలేదండీ!'' అని మొహమాటంగా నవ్వి నేలమీద చతికిలపడిందావిడ.



"మా అత్తగారి గురించి నేనేం చెప్పినా గొప్పలు చెబుతున్నాననుకుంటారు కాని, ఆవిడ వంట గొప్ప రుచిగా చేస్తారండి. రుచికి రుచి, శుభ్రానికి శుభ్రం. మన టైపు కాదండి" అన్నాడు కృష్ణమూర్తి.

మా అత్తగారు బాత్‌రూమ్‌లో జారిపడి కాలు ఫ్రాక్చరవడంతో ఇంటి పని, పిల్లలని స్కూలుకి తయారుచెయ్యడం మా అత్తగారి సంరక్షణలో సతమతమవుతున్న నేను మావారి ప్రతిపాదనతో వంటమనిషి కోసం ప్రయత్నించాను.

వంటమనిషిని చూడమని, కృష్ణమూర్తికి చెప్పి నాలుగురోజులయినా కాకుండా అతని అత్తగారిని వెంటపెట్టుకుని తీసుకురావడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

అలా మొదటి చూపులోనే నాకు సదభిప్రాయం ఏర్పడిన ఆవిడ మరుసటి రోజునుంచే మా ఇంట్లో వంటకి రావడం మొదలుపెట్టింది. అమృతం లాంటి తన చేతి వంటతో మా అత్తగారినే కాదు మా కుటుంబ సభ్యులందరినీ మెప్పించింది.

సుశీలమ్మ గారిది ఒకప్పుడు కలిగిన కుటుంబమే. ఆవిడ భర్తకి నాలుగెకరాల పొలం వుండేది. ఆయన స్నేహితుడు వ్యాపారం నిమిత్తం బ్యాంకులోను తీసుకున్నప్పుడు ఆయన హామీ వున్నాడట. ఆ స్నేహితుడు వ్యాపారంలో నష్టం వచ్చిందని ఐ.పి. పెట్టాడట. ఆయన హామీ వున్నందుకు ఆ లోన్ తీర్చవలసి వచ్చింది. పొలం అమ్మి అప్పుతీర్చి జీవనాధారమైన పొలం పోయిందన్న బెంగతో ఆరునెలలకే మరణించాడాయన. ఆయన మరణంతో ఆ సంసారం రోడ్డున పడింది. పెద్దకూతురు జానకి పెళ్ళి చెయ్యడానికి సుశీలమ్మగారు నానా అవస్థ పడింది. అల్లుడు పేపరుబోయ్‌గా పనిచేస్తున్నాడు. రెండో కూతురు వసంతని కృష్ణమూర్తికి ఇచ్చి పెళ్ళి చేసింది. మూడో కూతురు రాధ మానసిక లోపంతో పుట్టింది. దాన్ని మానసిక లోపం కూడా అనకూడదేమో! ఒకసారి విజ్ఞతతో మాట్లాడే ఆమె మరొకప్పుడు చిన్నపిల్ల కంటే కనాకష్టంగా పేచీ పెడుతుంది ఇవన్నీ సుశీలమ్మ చెబుతుంటే విన్న నా గుండె ద్రవించిపోయింది.

***

"మా ఆవిడ కడుపుతో ఉందండీ!" చెప్పాడు కృష్ణమూర్తి.

"అదేమిటోయ్ నువ్వు వేసెక్టమీ చేయించుకోలేదా అప్పట్లో" అడిగేరు మావారు.

"రాజ్యానికి ఆపరేషన్ చేయించానండీ! అది ఏదో ఒకరోజు బాల్చీ తన్నేస్తుందని నేను రెండో పెళ్ళి చేసుకోవలసి వస్తుందని తెలుసు. నేను ఆపరేషన్ చేయించుకుంటే సమస్య లొస్తాయి కదా! సవతి పిల్లలెందరున్నా తనకి సంతానం లేదని రెండోభార్య గొడవ పెడుతుంది కదా! అందుకే ముందు చూపుతో రాజ్యానికి ఆపరేషన్ చేయించాను"

నాకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. అతను భార్య మరణానికే కాదు తను రెండోపెళ్ళి చేసుకోవడానికూడా కొన్నేళ్ళ క్రిందటే మానసికంగా సంసిద్ధుడయినందుకు అతన్ని అభినందించాలో, అసహ్యించుకోవాలో అర్థం కాలేదు.

ఆర్థికంగా చితికిపోయిన సుశీలమ్మ గారికి, నెల తప్పిన వసంతకి నాకు చేతనయినంత ఆర్థిక సహాయం చేస్తూనే వున్నాను. మా ఇంటి వెనుకవున్న అవుట్ హౌస్ ఖాళీ చేయించి, సుశీలమ్మగారి కుటుంబాన్ని అందులో వుండమన్నాను. ఆ రకంగా ఆవిడకి నెలకి అయిదు వందలు అద్దె కట్టే ఖర్చు తప్పింది.

***

వసంత చనిపోయింది. 'డెలివరీ' టైములో. హెమరేజి వల్ల తీవ్ర రక్తస్రావంతో. ఆమె మరణించింది. సుశీలమ్మగారి కడుపుకోతతో ఆ వీధి దద్దరిల్లిపోతోంది. ఆవిడని ఓదార్చడానికి నా దగ్గర మాటలు లేవు. మాటలతో తీరే దుఃఖం కూడా కాదది. పురిటి కందు సంరక్షణ బాధ్యత సుశీలమ్మగారిపై పడింది. కృష్ణమూర్తి వసంత పోయిన రోజు ఏడ్చిన ఏడుపు నా చెవులలో ఇప్పటికీ ప్రతిధ్వనిస్తూనే వుంది.

వసంత మరణించి నెలరోజులు... సుశీలమ్మగారు మా ఇంట్లో వంటకొచ్చి వెళ్తోంది. "మనసు కాస్త కుదుట పడే వరకు పనిలోకి రావద్దన్నాను కదండీ మేమేదో తంటాలు పడతాము కదా?" అన్నా వినిపించుకోలేదావిడ.

ఆవిడ చెప్పినదాని సారాంశమిది. క్రితంరాత్రి రాధకి, కృష్ణమూర్తికి శోభనం ఏర్పాటు చేసిందిట ఆవిడ. గదిలోకి పంపిన పావుగంటకే రాధ ఏడుస్తూ తలుపు తీసుకుని తల్లి దగ్గరికొచ్చిందిట.
"బావ మంచివాడు కాదమ్మా! నా ఒళ్ళంతా ముట్టుకున్నాడు" అందిట.
నాకు కృష్ణమూర్తిపై వున్న అసహ్యం రెట్టింపయింది.
మానసికంగా ఎదుగుదల సరిగాలేని పిల్లని తానేదో ఉద్ధరిస్తానని పెళ్ళి చేసుకున్నాడు సరే, ఆ పిల్లని లాలనతో, ప్రేమతో, తనదారికి తెచ్చుకోకుండా మొదటి రాత్రే పశువులా ఆ పిల్లమీద పడ్డ వీడు.. నా పళ్ళు కరకరలాడుతున్నాయి.

"ఇంట్లో వుంటే మరీ పిచ్చెక్కుతోంది" అంది.

పదిరోజుల తర్వాత చెప్పింది.

"మా అల్లుడు మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడటమ్మా" నిర్ఘాంతపోయాను. కృష్ణమూర్తిపై మొదటిసారిగా ఏహ్యభావం కలిగింది.

ఇద్దరు భార్యలని కాటికి సాగనంపి, మూడోపెళ్ళికి సిద్ధపడుతున్న ఈ మనిషి 'ఛీ! మనిషి కాదు... జంతువంటే బాగుంటుందేమో! పులి... అవును... పెళ్ళాల పులి. అదే సరైన ఉపమానం'

నేనా షాక్‌లోంచి తేరుకోకముందే మరో షాకిచ్చింది.

"మా రాధని చేసుకుంటానంటున్నాడమ్మా!"

అవాక్కయిన నేను తేరుకుని ఎలాగో అడిగాను.

"ఏం ఇంకెవరూ పిల్లనివ్వనన్నారా అతగాడికి?"

"ఇద్దరు పెళ్ళాలు పోయినవాడికి చూస్తూ చూస్తూ ఎవరు పిల్లనిస్తారమ్మా"

"రాధని అతనికివ్వడం మీకిష్టమేనా?"

"అన్నీ సవ్యంగా వుండి ఆరోగ్యంగా వున్నవాళ్ళకే పెళ్ళిళ్ళవడం కష్టంగా వుంది. మతిస్థిమితం సరిగాలేని పిల్లని ఎవరు చేసుకుంటారు? భార్య చనిపోతే మరదల్ని పెళ్ళి చేసుకోడం లోకసహజమే. నేనున్న పరిస్థితిలో కట్నమిచ్చి పెళ్ళి చెయ్యలేను. కట్నమిచ్చి చేద్దామన్నా రాధని పెళ్ళి చేసుకోడానికి ఎవరూ ముందుకి రారు అన్నారు నిస్సహాయంగా.

పదిరోజుల తరువాత రాధకి, కృష్ణమూర్తికీ గుడిలో పెళ్ళయింది.

పెళ్ళయిన మరునాడు పనిలోకి వచ్చిన సుశీలమ్మ గారి కళ్ళనిండా నీళ్ళు.

"ఏమయిందండీ?" ఆందోళనగా అడిగాడు.

ఆవిడ చెప్పినదాని సారాంశమిది. క్రితంరాత్రి రాధకి, కృష్ణమూర్తికి శోభనం ఏర్పాటు చేసిందిట ఆవిడ. గదిలోకి పంపిన పావుగంటకే రాధ ఏడుస్తూ తలుపు తీసుకుని తల్లి దగ్గరికొచ్చిందిట.

"బావ మంచివాడు కాదమ్మా! నా ఒళ్ళంతా ముట్టుకున్నాడు" అందిట.

నాకు కృష్ణమూర్తిపై వున్న అసహ్యం రెట్టింపయింది.

మానసికంగా ఎదుగుదల సరిగాలేని పిల్లని తానేదో ఉద్ధరిస్తానని పెళ్ళి చేసుకున్నాడు సరే, ఆ పిల్లని లాలనతో, ప్రేమతో, తనదారికి తెచ్చుకోకుండా మొదటి రాత్రే పశువులా ఆ పిల్లమీద పడ్డ వీడు.. నా పళ్ళు కరకరలాడుతున్నాయి. కోపాన్ని దిగమింగి అడిగాను–

"రాధ 'అందుకు' మానసికంగా సంసిద్ధంగా వుందో లేదో తెలుసుకోకుండా శోభనం ఏర్పాట్లెలా చేసారు?"

"శోభనం జరిగి తీరాలని పట్టుబట్టాడండీ అతను" అసహాయమైన కోపం, ఆవిడ స్వరంలో.

"మీ అమ్మాయి గదిలో నుంచి బయటికి రాగానే ఇంకెందుకని అతనూ వెళ్ళిపోయాడా?"

"లేదు. పొద్దుట వెళ్ళాడు. వెళ్ళేముందు నాదగ్గరకొచ్చి... ఛీ!" ఆవిడ ముఖం ఎర్రబడిపోతోంది.

"ఏమన్నాడండీ ఆ పశువు?" ఆవేశంలో సంస్కారాన్ని మరిచిపోయాను.

"రాధని దగ్గరకి తీసుకుంటే నా చెయ్యి విదిల్చి కొట్టి గదిలోంచి పారిపోయి వచ్చేసింది. మీరు ఆమెకి దాంపత్యమంటే ఏమిటో భార్యాభర్తల మధ్య సెక్స్ ఎంత అవసరమో నచ్చచెప్పండి. నన్ను పెళ్ళి చేసుకోడానికి ఒప్పుకుంది, కదా ఆమెకి, అన్నీ తెలుసనుకున్నాను. లేకపోతే హాయిగా అనకాపల్లి సంబంధమే చేసుకునేవాడిని" చెప్పి బావురుమంది.

జుగుప్సతో, అసహ్యంతో నా మనసు ముడుచుకుపోతోంటే ఛీత్కరించాను.

"వాడు ఎంత నీచుడైనా తప్పదమ్మా! అల్లుడు. రాధకి ఎలాగోలా నచ్చచెప్పి వాడితో కాపురానికి ఒప్పించాలి. నేను చచ్చిపోతే దాన్ని ఎవరు చూస్తారు?' అందావిడ కళ్ళొత్తుకుంటూ.

కృష్ణమూర్తి కేరెక్టర్ బాగా అర్థమయింది నాకు. వాడు మనిషి కాదు. జంతువు. వాడి దృష్టిలో ఆడది సెక్స్‌కోసం నిర్దేశించబడిన మనిషి. 'అనారోగ్యంతో బాధపడే రాజ్యాన్ని కూడా వదలని కామాంధుడు' అనుకోగానే అతనిమీదున్న ఏహ్యాభావం తిరస్కారంగా మారింది.

రాధకి భర్త మాట వినాలని ఎంత నచ్చచెప్పినా వినలేదట. బావ దగ్గరకి వెళ్ళనని మొండికేసిందిట. ''మొగుడుంటే రోజూ మల్లెపూలు కొని తేవాలి. నెలకో సినిమాకి తీసుకెళ్ళాలి. ఇట్లాంటి ఛండాలపు పనులు చేస్తాడని తెలిస్తే అసలు పెళ్ళే చేసుకునేదాన్ని కాదు'' అందిట.

ఇవన్నీ నాకు చెప్పి ''నాకర్మ'' అని తల కొట్టుకుని ఏడ్చిందావిడ.

***

గోరుచుట్టు మీద రోకటి పోటులా ఆవిడ పెద్దకూతురు జానకి భర్త యాక్సిడెంటులో చనిపోయాడు. మొదలు నరికిన వృక్షంలా కూలబడిపోయిందావిడ. రెక్కలు తెగిన పక్షిలా నిస్సహాయంగా రోదిస్తున్న ఆవిడని పరామర్శించడానికి నాకు నోటమాట రాలేదు.

నెలరోజుల తరువాత పెరటి తోటలో వంకాయలు కోస్తున్న నాకు సుశీలమ్మగారు తీవ్రస్వరంతో ఎవరిమీదో అరవడం విని మళ్ళీ ఏ ఉపద్రవం ముంచుకొచ్చిందో అని గాభరాగా అవుట్ హౌస్ దగ్గరికి వెళ్ళాను.

పూనకం వచ్చినదానిలా అరుస్తోందావిడ. ఎదురుగా కృష్ణమూర్తి. ఈ పశువు రాధనేదో చేసి వుంటాడు. అందుకే ఆవిడ అరుస్తోందనుకుంటూ అక్కడనుంచి కదిలి రాబోయాను;

''నువ్వు మనిషివి కాదురా! పశువ్వి! ఊరకుక్కవి. నీకు వావి వరుసలు లేవు. నీతి నియమాలసలే లేవు. భార్య అక్కగారిని.... వదినెని... తల్లితో సమానమైన స్త్రీని పెళ్ళి చేసుకుంటానంటావా?'' ఆవిడ మాటలు విని అప్రయత్నంగానే ఆగిపోయాను.

''మాటలు మీరకండి నేను ఈ ఇంటి అల్లుడిననే విషయాన్ని మరచిపోయి మీ ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. నాకు పిల్లనిచ్చే వాళ్ళు లేక మీ అమ్మాయినిమ్మని అడగడం లేదు. నేను మంచివాడిని కాబట్టి వెధవ ముండని, కొన్నాళ్ళు ఇంకోడితో కాపురం చేసినదాన్ని పెద్దమనసుతో పెళ్ళి చేసుకుంటానంటున్నాను. నేను పెళ్ళి చేసుకుంటానంటే రేపీ పాటికి వందమంది అమ్మాయిలు క్యూలో నిలబడతారు తెలుసా?''

''నువ్వు నా అల్లుడివా? నా కూతురు చచ్చిపోయిన రోజే ఆ బంధాన్ని తెంపుకోవలసింది. నాకు గతి లేక ఆ అమాయకురాలిని నీకిచ్చి పెళ్ళి చేసాను. చూడు అందుకు నన్ను నేను చెప్పిచ్చుకుని కొట్టుకోవాలి'' ఛీత్కరించిందావిడ.

రాధ వున్నట్టుండి మెడలోని మంగళ సూత్రాన్ని తీసి అతనిమీదకి విసిరేసింది.

''ఇప్పుడు నువ్వు నా మొగుడివీ కాదు, ఈ ఇంటి అల్లుడివీ కాదు. బయటికి ఫో! నాకీ జన్మలో కనిపించకు.'' నేనూహించలేదు రాధ అలా చెయ్యగలదని కాని, అలా మాట్లాడగలదని కాని. భుజం తట్టి అభినందించాలనిపించింది.

''కావాలంటే నీ కొడుకుని తీసుకెళ్ళి నువ్వే పెంచుకో! వాడు ఇక్కడే వుంటే వాడికోసం మళ్ళీ మళ్ళీ వస్తూనే వుంటావు'' సుశీలమ్మగారు పసివాడిని అందించబోయింది.

''నెల తిరక్కుండా పెళ్ళి చేసుకుని గంపెడుమంది పిల్లల్ని కంటాను. నాకెందుకీ బాదరబందీ? అయినా పెళ్ళనగానే నెలల పిల్లాడిని పెంచడానికి ఏ అమ్మాయి ఇష్టపడుతుందీ? మీ మనవడిని మీరే పెంచుకోండి'' అని బయటకొచ్చిన కృష్ణమూర్తి గడప ఇవతల నిలబడిన నన్ను చూసి ఏమాత్రం సిగ్గుపడకుండా ఫిర్యాదు చేస్తున్నట్లు అన్నాడు.

''చూసారా అమ్మగారూ! మంచికి పోతే చెడు ఎదురయిందన్నట్టు వెధవ ముండ అయినా ఫర్వాలేదు, జానకిని పెళ్ళి చేసుకుని ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా వుందామంటే ఆవిడ ఎంత పోజు కొడుతోంది?'' అని ఇంకా ఏదో చెప్పబోతున్న కృష్ణమూర్తిని ఆగ్రహంతో చూస్తూ ఏహ్యత, తిరస్కారాలు మిళితమైన స్వరంతో 'ఛీ' అన్నాను.

*


చిరునామా:

హోతా పద్మినీదేవి,

పోస్ట్‌బాక్స్ నెం. 46,

రాజమండ్రి - 1